
దశ మహావిద్యలలో 7వ మహావిద్య
శ్రీ ధూమావతి దేవి
నిత్ర పబ్లికేషన్స్

## దశమహావిద్యల ఆవిర్భావం



శ్రీ ఆదిశక్తి అవతారాలు భూలోకంలో ఎన్నో ఉన్నట్లుగా వివిధ పురాణాలు పేర్కొంటు న్నాయి. ఇలా జగన్మాత ధరించిన అన్ని రూపాల్లో "దశ మహావిద్యలు" అనే పది రూపాలు ఎంతో విభిన్నమైనవిగా, విశిష్ట మైనవిగా లోకంలో ప్రసిద్ధి పొందాయి. పూర్వం దుర్గాదేవి లోకాలని కాపాడాలని దేవతల్ని ఉద్ధరించాలని దుర్గముడితో యుద్ధానికి ఉపక్రమించింది. దేవీ దుర్గముల మధ్య భయంకరంగా యుద్ధం కొనసాగుతున్న సమయంలో దేవీ శరీరం నుంచి ఒక్కసారిగా ఈ దశమహావిద్యలు ఆవిర్భవించాయని చెబుతారు.

## చింతామణి ద్వీప నివాసిని

శ్రీదేవి భాగవతంలోని 12వ స్కంధంలో ఆదిపరాశక్తి కొలువుండే మణిద్వీపంలోని నవరత్న ప్రాకారంలో ఈ దశమహావిద్యలన్నీ కొలువుదీరి ఉంటాయని చెప్పటం జరిగింది. దీనిని బట్టి చింతామణి ద్వీప నివాసిని అయిన ఆదిపరాశక్తికి అత్యంత సమీపంలో నివసించే ఈ మహాశక్తులే దశమహావిద్యలని తెలుస్తుంది. అందుకే ఈ మహావిద్యలకి ఇంత గొప్ప ప్రాముఖ్యత లోకంలో కలిగింది.

## శాక్త తంత్రములో ముఖ్యమైన విద్యలు

శాక్తతంత్రములో ఎందరు దేవతలున్నా ముఖ్యముగా ఉపాసింపబడే వారు దశమహావిద్యలు. అచింత్యము, అవ్యక్తము అయిన చైతన్యమును ఈశ్వరుడు అంటుంది తంత్రము. అదే చైతన్యము కదలికను పొంది త్రిగుణాత్మికగా మారి సృష్టిస్థితిలయములను చేస్తున్నపుడు శక్తి అవుతుంది. ఆ శక్తి ప్రపంచమును నడిపించుటకు పది రూపాలుగా ఉంటుంది. ఆ పదిరకములైన శక్తులే దశమహా విద్యలు.

## దశ మహావిద్యా దేవతలు



కాళి, తార, షోడశి, భువనేశ్వరి, భైరవి, ఛిన్నమస్త, ధూమవతి, భగళా ముఖి, మాతంగి, కమలాత్మిక అన బడువారే దశ మహావిద్యలు. వీరు కేవలము బాహ్య ప్రపంచము నందే గాక అంతర్ ప్రంచమున కూడా అధివసించి ఉంటారు. కనబడే బాహ్య ప్రపంచముగాని, కనపడని ఆంతరిక ప్రపంచముగాని వీరి ఆధీనములోనే నడుస్తూ ఉంటాయి. వీరిని సాధనామార్గమున దర్శించ వచ్చు. వీరి అనుగ్రహమును పొందవచ్చు. దానితో ప్రపంచమున అసాధ్యములైన కార్యములు సాధించవచ్చు. వీరు శక్తులు. అనగా శక్తి శరీరము కలిగిన చైతన్య పుంజములు.

## ప్రతి అవతారమునకు ఒక ప్రత్యేకత



దశమహావిద్యలు పేరుకు తగ్గట్టుగ అపారమైన జ్ఞాన మూర్తులుగా తెలుపబడ్డారు. ప్రతి ఒక అవతారము ఒక ప్రత్యేకతను కలిగి ఉంది. ఆధ్యాత్మికతను సంతరించుకున్నవారికి ఈ దశమహావిద్యలు ఎంతో ప్రేమ, ధైర్యము, జ్ఞానముతో కనిపిస్తాయి. తాంత్రికులకు ఆరాధ్య దేవతలుగా ఈ పది మంది దేవతలు ప్రాముఖ్యం చెంది ఉన్నారు. వీరిలో మొదటి ఐదుగురు దేవతలు ఉగ్రదేవతలుగా గుర్తించబడ్డారు. కానీ వారు నిజానికి దయామయులుగా ఉంటారు. మిగిలిన ఐదుగురు దేవతలు శాంత స్వరూపులుగా కనిపిస్తారు. దశమహావిద్యలు అని పేర్కొనబడిన పది మంది ఆదిపరాశక్తి అంశల యొక్క కథలు, మంత్రాలు మరియు ఆ దేవతల యొక్క స్వరూపాల గురించి నియమ బద్ధంగ పఠించినపుడు ఆయా మంత్రాల యొక్క అధిష్టాన దేవతలయిన దశమహావిద్యలు అనుగ్రహిస్తాయి అని చెబుతారు.

## ఐహిక లాభమునకే ఉపాసన

జగన్మాత భుక్తిముక్తి ప్రదాయిని. అనగా ఐహిక లాభములను ఆముష్మిక లాభములను కూడా సమముగా ప్రసాదించగలదు. ఎక్కువగా మానవులు ఈ శక్తులను ఐహికలాభముల కోసమే ఉపాసించటం కనిపిస్తుంది.

# శ్రీ ధూమావతి దేవి



దశమహా విద్యలలో **7వ మహావిద్య శ్రీ ధూమావతీ దేవి.** ధూమ వర్ణంతో దర్శనమిచ్చే శ్రీ ధూమావతీ దేవికి జ్యేష్ఠమాసం శుక్లపక్ష అష్టమీ తిథి ప్రీతిపాత్రమైనది. దశమహావిద్యలలో అతి విచిత్రమైన అవతారం



కలిగిన మాత ధూమవతీ దేవి. ఈమె ఒక వితంతువుగా కనిపిస్తుంది. ఈ దేవతకి ఉచ్చాటన దేవత అని పేరు. తన ఉపాసకుల కష్టాల్ని, దరి ద్రాల్ని ఉచ్చాటన చేసి అపారమైన ఐశ్వర్యాన్ని ప్రసాదిస్తుంది. ఈ ధూమావతీ దేవి ఆరాధన వల్ల సాధకుడికి వివిధ రోగాల నుంచి, శోకాల నుంచి విముక్తి కలుగుతుంది. ఈ దేవి ఉగ్రతారయే. ఈమె శరణాగతి వల్ల విపత్తులు నాశనమై సంపదలు లభిస్తాయి. జీవుని ఆకలి, దప్పికల బాధలకు, కలహ దారిద్ర్యాలకు ఈమె కర్త. ఈ తల్లి అనుగ్రహం ఉంటే సమస్యలన్ని దూరం అవుతాయి.

## ధూమావతి నామం

ఒకనాడు పరమశివుడు ధ్యానంలో ఉండగా పార్వతీదేవి ఆకలిగా ఉంది అని అడుగగా శివుడు వేచి ఉండమనెను, మరల కొంత సమయం గడిచాక పార్వతిదేవి శివుని చూచి ఆకలి అని అడుగగా శివుడు మరల వేచి ఉండమని చెప్పెను, అది విని పార్వతిదేవి మిక్కిలి కోపంతో శివుని మ్రిగేసింది. ఆమెలో ఉన్న శివుడు కోపంతో మూడోకన్ను తెరచి పార్వతి దేవితో ఇట్లనెను "ఈ లోకంలో పురుషుడు అనే వాడు ఉండడు అనెను" దాని ప్రతిఫలమే ఆమె వితంతువు రూపం. శివుడు మూడో కన్ను తెరువగా ఆమెలో నుండి పొగ రావాగింది అందువల్లనే ఆమెకు ధూమవతి అని పేరు వచ్చినది అంటారు.

## దైవికజ్ఞానం కలిగించే దేవత



ధూమావతి దేవీలో ప్రతికూల లక్షణాలు ఎన్ని ఉన్నా ఆమె సానుకూల దృక్పథం కలిగి ఉంటుంది. ధూమావతి దయార్ద్ర మరియు ఉదార హృదయ. దైవిక జ్ఞానం మరియు విజ్ఞానాన్ని పెంచే గొప్ప ఉపాధ్యాయు రాలు. ఈ మాత కలిగించే విజ్ఞానంతో మానవుడు మాయా ప్రపంచంలోని భ్రమలను తొలగించుకొని నూతన ఆలోచనలతో పయనిస్తాడు.

## శత్రుభయం నుండి రక్షణ


ధూమావతి ఆకర్షణీయం కాని రూపం ఈ మాయా ప్రపంచంలోని మిడిమిడి జ్ఞానాన్ని జయించి శాశ్వత సత్యాన్ని పొందటాన్ని నేర్పుతుంది. పేదరికం, వ్యాధి, పిల్లల మరణం, శాపం, వితంతుతనము, చేతబడి, దురదృష్టాలు మరియు కేతు గ్రహం యొక్క ప్రతికూల ప్రభావాల వంటి అనేక తీవ్రమైన సమస్యల నుండి ఆమె తన భక్తులకు బలమైన రక్షణను అందిస్తుంది. శత్రుభయం నుండి ధూమావతి తన భక్తులను రక్షిస్తుంది. పార్వతి, దుర్గా మరియు భాగవతి వంటి అనేక ఇతర పేర్లలో కూడా ధూమావతిని పిలుస్తారు.

## ఎప్పుడూ ఆకలి, దాహంతో ఉండే మాత

ధూమావతి ఇతర మహావిద్యల మాదిరిగా కాకుండా ఎటువంటి నగలతో అలంకరించబడదు. ధూమావతి పాత, మురికి బట్టలు ధరిస్తుంది

మరియు జుట్టును విరబోసుకుంటుంది. వ్యక్తుల మధ్య తగాదాలు సృష్టించే ధూమవతి ఎప్పుడూ ఆకలితో, దాహంతో ఉంటుంది. తోడల తంత్రము ప్రకారము ధుమావతి వరాహ అవతారానికి సమానమైన దేవతగా చెబుతారు.

## జనన మరణాల అంతిమ గురువు



కటిక పేదరికం నుండి బయట పడటానికి ధూమావతి సాధనే మార్గ మని చెబుతారు. అన్ని రకాల వ్యాధుల నుండి బయట పడటానికి ధూమావతిని పూజిస్తారు. ధూమావతిని జనన మర ణాల అంతిమ పాఠాలు బోధించే గొప్ప గురువుగా భావిస్తారు. ధూమావతి స్వభావం ప్రకాశమానం కాదు, అస్పష్టత అని చెబుతారు. అంటే ఒక విషయాన్ని అస్పష్టం చేయటం అంటే ఒక విషయాన్ని స్పష్టం చేయటం అని తెలుసు కోవాలి. ధూమావతి అజ్ఞానం యొక్క శక్తిని లేదా సృజనాత్మక శక్తి యొక్క అంశాన్ని సూచిస్తుంది.

## దేవతల్లో వైధవ్య రూపిణి

దేవతల్లో వైధవ్య రూపిణిగా దర్శనమిస్తుంది. బూడిద రంగు ఆకృతి, మాసినవస్త్రాలు, వేలాడే స్తనాలు, విరబూసిన జుట్టు, ఆకలి గొట్టు, రౌద్రమైన చూపు, బొట్టు లేని ముఖంతో చాలా వృద్ధురాలుగా ఈ అమ్మ వారిని మనం చూస్తాం! దరిద్రగొట్టు పెద్దమ్మ అని పిలువబడే ఆ అమ్మ ఈ అమ్మే అని కొందరు అంటారు.

# శ్రీ ధూమావతి స్తోత్రమ్-2



ప్రాతర్యాస్యాత్కుమారీ కుసుమకలికయా జాపమాలాం జపంతీ
మధ్యాహ్నే ప్రౌఢరూపా వికసితవదనా చారునేత్రా నిశాయాం,
సంధ్యాయాం వృద్ధరూపా గలితకుచయుగా ముండమాలాం
వహంతీ సా దేవీ దేవదేవీ త్రిభువన జననీ కాళికా పాతు యుష్మాన్ 1

# శ్రీ ధూమావతి కవచం - 1



**శ్రీ పార్వత్యువాచ :**

1. ధూమావత్యర్చనం శంభో శ్రుతం విస్తరతో మయా
కవచం శ్రోతుమిచ్ఛామి తస్యా దేవ వదస్వ మే

**శ్రీ భైరవ ఉవాచ :**

2. శృణు దేవి పరం గుహ్యం న ప్రకాశ్యం కలౌయుగే
ధూమావత్యాస్తు కవచం శత్రువిగ్రహకారకమ్

# శ్రీ ధూమావతి అష్టోత్తర శత నామావళి



ఓం ధూమవత్యై నమః

ఓం ధూమ్రవర్ణాయై నమః

ఓం ధూమ్రపానపరాయణాయై నమః

ఓం ధూమ్రాక్ష మథిన్యై నమః

ఓం ధన్యాయై నమః

ఓం ధన్యస్థాన నివాసిన్యై నమః